క్లుప్తంగా

గ్రామాల్లో వైద్య శిబిరాలు



కుసుమరాయిలో వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

గంగవరం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుసుమరాయి, కొమరవరం గిరిజన గ్రామాల్లో 104 వైద్య శిబిరాలను స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి భావన ఆధ్వర్యం లో నిర్వహించారు. 64మందికి వైద్య సేవలం దించారు. పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు విజ యలక్ష్మి, వెంకటరత్నం, ఏఎస్ఎంలు అనూష, పద్మప్రియ, పార్వతి, ఆశలు మంగాయమ్మ, నాగమణి, 104 సిబ్బంది మహేష్, యజ్ఞేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సారాతో వ్యక్తి అరెస్టు



సారాతో నిందితుడు సూర్యారావు

అడ్డతీగల: మండలంలోని రాయపల్లిలో సారా విక్రయిస్తున్న పిల్లారిశెట్టి సూర్యారావు అనే వ్యక్తిని, 30 లీటర్లు సారాతో శనివారం అరెస్ట్ చేసినట్టు దుశ్శర్తి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. రాయపల్లిలో సారాను విక్రయిస్తున్నట్టు అం దిన సమాచారం మేరకు శనివారం అతని ఇం టిపై దాడిచేసి 30 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితుడుని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధిం చారన్నారు.

తాగునీటి పథకం ప్రారంభం



కుళాయిని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సన్యాసిదొర తదితరులు

జి.మాడుగుల: పెదలువ్వాసింగి పంచాయతీ కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.5లక్షలతో నిర్మించిన తాగునీటి పథకం, మరమ్మతు చేసిన డీఆర్ డిపోను శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, ఎం పీటీసీ గబ్బాడి సన్యాసిదొర, నాయకుడు కొం డపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. దీం తో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమ స్యల, డీఆర్ డిపో సమస్యలు పరిష్కారమై నట్టు చెప్పారు. వైస్ సర్పంచ్ గణపతి, వార్డు నంబర్ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పం డుదొర, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఈశ్వర్‌పడాల్, నాయకులు బంగార్రాజు, కర్రి పడాల్ సన్యా సిపడాల్ తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనాలకు మోక్షమెన్నడో?



ముంచంగిపుట్టు: మండల కేంద్రం లో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ భవనం పాడైన పట్టించుకునే వారే కరవయ్యారు. పంచాయ తీరాజ్, విద్యాశాఖ, పోస్టల్ శాఖలకు చెందిన అధికారులు ఒకే భవనంలో మూడు గదులలో మూడు శాఖల అధికారులు వినియోగిస్తున్నారు. ఇటీవల ఎంపీడీవో కార్యాలయ సమీపంలో భారీ వృక్షాలు తొలగింపు పనులు జరుగు తున్న సమయంలో భారీ చెట్టు భవనంపై పడింది. దీంతో భవనం పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయి. గోడలు పాడైయ్యాయి. దీంతో పోస్టల్ శాఖ అధికారులు కార్యాలయాన్ని మరోక చోటుకు మార్చుకున్నారు. అయితే పంచా యతీరాజ్ శాఖ మాత్రం పాడైన భవనం గదిలోనే పనులు కొనసాగిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండ లంలో 23 పంచాయతీల్లో ఉన్న 205 పాఠశాలలకు చెందిన పుస్తకాలు నిల్వ ఉంచే భవనం కావడం అవ స్థలు తప్పడం లేదు. రానున్న విద్యా సంవత్సరా నికి సంబంధించిన పుస్తకాలు త్వరలో రాను న్నాయి. పుస్తకాలు వస్తే ఎక్కడ నిల్వ ఉంచాలో తెలి యక సిబ్బంది, అధికారులు తికమక పడుతు న్నారు. మండల పరిషత్ కార్యాలయాలనికి చెందిన భవనం కావడం, సంబంధింత అధికారులు స్పం దించి పాడైన భవనాన్ని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతు న్నారు.



రాజవొమ్మంగిలో శిథిలావస్థకు చేరిన ఐటీడీఏ అతిథి గృహం



ముంచంగిపుట్టులో శిథిలావస్థలో ప్రభుత్వ భవనం

శిథిలావస్థలో ఐటీడీఏ అతిథిగృహం

రాజవొమ్మంగి: మండల కేంద్రం నడిబొడ్డున దాదాపు 50 ఏళ్ల కిందట నిర్మించిన ప్రభుత్వ ఉద్యో గుల వసతి గృహాలు (99 క్వార్టర్స్), ఇదే ప్రాంతం లో గల ఐటీడీఏ పీవో అతిథి గృహం, గృహ నిర్మాణ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. ఎటు చూసినా పిచ్చిమొక్కలు పేరుకపోయాయి. విషస ర్పాలు సంచరిస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఐటీడీఏ అతిథి గృహం శిథిలదశకు చేరింది. గోడలు పగిలి పోయి, కిటికీలు తలుపులు పాడయ్యాయి. గృహ ఆవరణలో తుప్పలు నిండిపోయాయి. పెద్ద పెద్ద వృక్షాలు ఒరిగి, ఎప్పుడు కూలుతాయోనని ఆం దోళన సర్వత్రా నెలకొంది. అతిథి గృహం ప్రహరీ బీటలు వారింది. ఇక్కడ గల ప్రభుత్వ ఉద్యోగుల కాలనీలలో కొన్ని భవనాలను స్వచ్ఛందంగా మర మ్మతులు చేసుకొని అధికారికంగా కొందరు, అనధి కారికంగా మరికొందరు నివసిస్తున్నారు. ఇందులో చాలా గృహాలు నివాశ యోగ్యంగా లేక పూర్తిగా పాడయ్యాయి. ఇటువైపు వచ్చే వారి ఈ శిథిల భవ నాలను చూసి భయపడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ భవనాల మరమ్మతు కోసం కనీసం పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిం చి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఈకేవైసీ తప్పనిసరి



మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి: రేషన్‌కార్డు లబ్ధిదారులందరికీ సత్వరమే ఈకేవైసీ పూర్తిచేయాలని తహసీల్దారు రామకృష్ణ అన్నారు. మండలంలోని ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ ఆపరేటర్లు, సేల్స్‌మెన్‌లు, వీఆర్వోలతో ప్రత్యేకంగా నిత్యావసర సరకుల పంపిణీ, ఈకేవైసీ నమోదు వంటి వాటిపై సమీక్షించారు. జీకేవీధి-2 పెదవలస, దుప్పిలవా డలో ఈకేవైసీలు అధికంగా పెండింగ్ ఉన్నాయన్నా రు.వాటిని సత్వరమే పూర్తిచేయాలని తహసీల్దార్ రామకృష్ణ ఆదేశించారు.

రేపటి నుంచి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

గంగవరం : స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి జూన్ ఆరో తేది వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయాధికారి గం గాభవాని తెలిపారు. ఈ శిబిరంలో ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కథలు చెప్పడం, కథలు చదివించడం, చిత్రలేఖనం , పేపర్ క్రాఫ్ట్, సంగీతంపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పం పించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం

జి.మాడుగుల: మండలంలోని వంతాల పం చాయతీ కేంద్రంలో ఖరీఫ్ ప్రణాళిక 2025-26లో భాగంగా రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ సామా జిక నిర్వాహక ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగిం ది. యూనిట్ ఇన్‌చార్జి జె.కృష్ణారావు మాట్లాడుతూ తొలకరి వర్షాపు జల్లులు పడ్డ వెంటనే దుక్కుల పనులు చేపట్టి 25 నుంచి 30రకాలు విత్తనాలు వేసుకుంటే వచ్చే ఫలితాల గురించి ఆయన వివరిం చారు. నవధాన్యాలు పీడీఎంఏ విధానం, ప్రకృతి వ్యవసాయం గురించి ఆయన తెలియచేశారు. అనంతరం గ్రామంలో రైతులతో ర్యాలీ నిర్వహిం చారు. సర్పంచ్, ఎంపీటీసీ కళ్యాణి, మాజీ సర్పంచ్



వంతాలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న యూనిట్ ఇన్‌చార్జి కృష్ణారావు

కొండబాబు, వీవోఏ ఈశ్వరమ్మ, వీవో వోబీలు ఏపీ సీఎస్ఎఫ్(ఆర్‌వైఎస్ఎస్) సీఆర్‌పీలు గణేష్, కృ ష్ణమోహన్, శ్రీనివాస ఆచారి, కృష్ణహరి, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

జి.మాడుగుల: క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆరో గ్యాన్ని ఇస్తాయని, యువత క్రీడల పట్ల దృష్టి సారిం చాలని సర్పంచ్ కిముడు రాంబాబు, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు(బుజ్జి), ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మత్స్యరాస రామరాజు, కార్యదర్శి గసాడి రెడ్డిబాబు తెలిపారు. జి.మాడుగులలో మే నెల 4 నుంచి 6వరకు జరగనున్న మత్స్యమాడుగులమ్మ తల్లి మహోత్సవాల్లో భాగంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు

ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని వారు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎం తగానో దోహదపడుతాయన్నారు. క్రీడల్లో రాణించా లన్నారు. సర్పంచ్, ఎంపీటీసీలు, టోర్నీ నిర్వాహ కులు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం మరమ్మతు పనుల పరిశీలన

చింతపల్లి: మండలంలో తాజంగి రిజర్వాయర్ మర మ్మతు పనులను శనివారం సాగునీటి సరఫరా విభాగం ఈఈ రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజంగిలో రూ.20లక్షల వ్యయంతో మరమ్మతు పనులు జరుగు తున్నాయన్నారు.

ఇప్పటి వరకూ సుమారు 7లక్షల మేర విలువైన పనులు పూర్తిచేసినట్టు డీఈ నాగేశ్వరరావు ఈఈకి వివరించారు. చింతపల్లి మండలంలోని పశువులబం ద, కోటగున్నాల, బెన్నవరం ప్రాంతాల్లోనూ చెక్ డ్యాంలు, చెరువుల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఈఈ ఆదేశించారు. చింతపల్లి ఏఈఈ



తాజంగి రిజర్వాయరు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఈఈ రాజేశ్వరరావు

లోకేష్‌కుమార్ , తాజంగి నీటి సంఘం అధ్యక్షుడు బాలయ్యపడాల్ పాల్గొన్నారు.

పాత విత్తనాలతో అధిక దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

డుంబ్రిగుడ: పాత విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని సంజీవిని సంస్థ డైరెక్టర్ దేముళ్లు అన్నారు. మండలంలో సాగర పంచాయతీ కిల్లో గుడ గ్రామంలో సంజీవిని స్వేఛంద సంస్థ ఆధ్వ ర్యంలో పాత విత్తనాల పండుగని నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, సంస్థ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత విత్త నాలను వినియోగించి, పాత పద్ధతుల ద్వారా సాగుపై గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. పాత విత్తనాల ప్రాధాన్యతను వివరిం చారు. ఇందులో భాగంగా పాత విత్తనాల పం డగను నిర్వహించినట్టు చెప్పారు. వ్యవసాయ శాస్త్ర వేత్తలు, సంస్థ ప్రతినిధులు, గిరిజన రైతులు తదిత రులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో అనర్థాలు



యండపల్లివలసలో గిరిజనులతో మాట్లాడుతున్న సిఐ హిమగిర

అరకులోయ టౌన్: యండపల్లివలస గ్రామంలో శనివారం అరుకు సీఐ హిమగిరి శనివారం పర్యటిం చారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాలు వల్ల భవిష్యత్తు నాశనమవుతుం దన్నారు. గంజాయి అక్రమ రవాణా, సారా, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గం జాయ సాగు, రవాణా చట్టరీత్యా నేరమని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మూఢనమ్మ కాల వల్ల ప్రాణాలకు ముప్పు అని, వాటిని నమ్మవ ద్దన్నారు. ఎస్ఐ గోపాల్‌రావు, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ పి.ఎస్.రాజు, పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

జి.మాడుగుల: మండలంలో వంజరి పంచాయతీ పినకిల్తారి గ్రామంలో కనకదుర్గమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ ధర్మకర్త వంజరి సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరి పారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుం చి భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు సమ ర్పించారు. వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ



కోలాటం ప్రదర్శించిన మహిళలకు నగదు అందజేస్తున్న ఆలయ ధర్మకర్త సన్యాసినాయుడు

ఆధ్వర్యంలో కోలాటం, థింసా, హరిభజన వంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాం స్కృతిక కళా బృందాలకు ఒక్కో బృందానికి రూ.2016 నగదు చొప్పున ఆయన అందజేశారు. భారీ అన్నసమారాధన జరిగింది. విశ్వహిందూ పరి షత్ జిల్లా ఉపాధ్యక్షుడు, ధర్మప్రసార ప్రముఖ్ రీమెలి అప్పలరాజు, భజరంగ్ దళ్ జిల్లా ప్రముఖ్ వెంకటరమణ, గ్రామ పెద్దలు కె.గణపతి,కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

పీసా కమిటీ ఎన్నిక తొమ్మిదోసారి వాయిదా

గైర్హాజరైన గ్రామస్తులు

వై.రామవరం: ఇంతవరకు 8 సార్లు వాయిదా పడిన వై.రామవరం పంచాయతీ పీసా కమిటీ ఎన్నిక తొమ్మిదోసారి శనివారం నిర్వహించగా తిరిగి వాయిదా పడింది. 200 మందికి పైగా ఓటర్లు ఈ ఎన్నికకు హాజరై ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా ఇంతకుముందు ఎనిమిదిసార్లు నిర్వహించిన ఎన్నిల ప్రక్రియకు సుమారు ఏభై మంది మాత్రమే హాజరుకాగా ఎన్నిక వాయిదా పడుతూ వచ్చింది. అయితే శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియకు ఒక్కరు కూడా హాజరుకాక పోవడంతో పీసా కమిటీ ఎన్నిక జరగలేదు. ఎన్నికపై గత రెండు రోజులుగా విస్తృతంగా గ్రామంలో ప్రచారం చేసినప్పటికీ ఓటర్లు



పీసా కమిటీ ఎన్నికకు గ్రామస్తుల గైర్హాజరుతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

హాజరుకాక పోవడంతో అధికారులు నిర్ణీత సమయం ముగిశాక వేదిక నుంచి వెనుతిరిగారు. ఎన్నికల ప్రత్యే కాధికారి ఐటీడీఏ పీఏఓ ఎల్.రాంబాబు, ఎంపీడీవో కె.బాపన్నదొర, ఈవోపీఆర్డీ డి.శివకుమార్. పం చాయతీ కార్యదర్శి ఎస్.సతీష్, సచివాలయం డీఏ కనకప్రసన్న, విగ్నేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మేడే ను విజయవంతం చేయండి

రంపచోడవరం: మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీటూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమానికి పెద్దఎత్తున కార్మిక వర్గం హాజరు కావాలని కోరారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్మికులకు నష్టం కలిగేందుకు మోదీ ప్రభుత్వం నూతనంగా అమలు చేసేందుకు యోచిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ శక్తులను సంపన్నులుగా చేయా లనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. మోదీ ప్రభుత్వ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు వెంకట్

తీరున నిరసిస్తూ మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త కారి ్మక సమ్మె బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అంగన్‌వాడీ, వెలుగు యానిమేటర్లు, అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొవాలని కోరారు



హుకుంపేటలో కురుస్తున్న వర్షం

మన్యంలో భారీ వర్షం



సంతబయిలులో నిలిచిన వర్షపునీరు

డుంబ్రిగుడ/హుకుంపేట: డుంబ్రిగుడ, హుకుంపేట మండలాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులు, ఉరుముల, మెరుపులతో వాన కురవడంతో అరకు, డుంబ్రిగుడ, కించుమండ, సాగర, కురిడి తదితర ప్రాంతాల్లో వర్ష కురిసిన వర్షానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సాగర పంచాయతీ కిల్లోగుడలో కురు స్తున్న వర్షం నుంచి రక్షణ పొందేందుకు చెట్టు కింద నిలుచున్న గిరిజనుడు పక్కిరుపై చెట్టు కొమ్మ విరిగి పడింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వద్ద అరకులోయ ఏరియా ఆసుపత్రికి తర లించి వైద్యం అందిం చారు. హుకుంపేటలో కురిసిన వర్షానికి సం తకు వచ్చిన గిరిజనులు ఇబ్బందులు పడ్డారు.



గాయాలు పాలైన పక్కిరు

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

వీఆర్‌పురం: మండల కేంద్రం వీఆర్ పురంలో ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదన్నారు.మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు.

నేడు గంధ అమావాస్య ఉత్సవం

కొఠింకోట: నూకాంబిక ఆలయంలో ఆదివారం గం ధ అమావాస్య ఉత్సవం జరగనుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వేగి శివ గణేష్ తెలిపారు. ప్రత్యేక కుంకుమార్చనలు జరుగుతాయన్నారు.

స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని ఆందోళన



నీలకంఠం

జి.మాడుగుల: ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని, నూరు శాతం రిజర్వేషన్ నియామక చట్టం ఆర్డినెన్స్ జారీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మన్నపడాల్, జీవో నెంబర్3 సాధన కమిటీ జిల్లా కార్యదర్శి మత్స్యరాస నారాయణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం నుంచి జీపుల స్టాండ్ వరకు శనివారం ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడు దల చేసిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అరకులో ఎన్నికల సభలో చంద్రబాబునాయుడు జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలుచేయ లేదన్నారు. మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదివాసు లకు 100 శాతం ఉపాధ్యాయ నియామకాలు కల్పిం చేందుకు ప్రత్యే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆదివాసీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగులతో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసీ ప్రజా సం ఘాలు, గిరిజన నిరుద్యోగులతో పెద్ద ఎత్తున ఆం దోళన చేపడుతాయని వారు హెచ్చరించారు. నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో రాస్తారోకో నిర్వహిస్తున్న నిరుద్యోగుల సంఘం నాయకులు

మెగా డీఎస్సీతో ఆదివాసీలకు దగా:

ముంచంగిపుట్టు: కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో ఆదివాసీలను దగా చేసిందని కాం గ్రెస్ పార్టీ ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ వెంగడ నీలకం ఠం అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లా డుతూ డీఎస్సీ ప్రకటిస్తే ఉపాధ్యాయులు అవుతామని కలలు కన్నా ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగింద న్నారు. జీవో నెంబర్-3ను తక్షణమే అమలు చేయా లని, లేకపోతే గిరిజన యువత భవిష్యత్తు నాశనమ వుతుందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబునా యుడు జీవో నెంబర్ 3ను కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పి, నేటికి దానిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఎక్కువ ఉద్యో గాలు వస్తుండడం ,రానున్న రోజుల్లో గిరిజన చట్టా లకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే జీవో నెంబ ర్-3ను అమలు చేయాలని, ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉగ్రదాడులకు నిరసనగా శాంతి ర్యాలీ



రాజవొమ్మంగిలో మానవహారం

రాజవొమ్మంగి/ఎటపాక: జమ్మూకాశ్మీరులోని పెహెల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి శాంతి కలగాలని కోరుతూ మండల కేంద్రం లో శనివారం యూటీఎఫ్, ప్రజాసంఘాల నేతృ త్వంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహిం చారు. అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడులు చేయడం అమానుషమన్నారు. మరోసారి జరుగ కుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల ని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షిం చాలని కోరుతు నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసంఘాల నాయకులు, ఎంపీటీసీ సభ్యుడు



ఎటపాకలో కొవ్వొత్తులతో ర్యాలీ

పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. ఎటపాకలో జరిగిన శాంతి ర్యాలీలో సతీష్, సుబ్రహ్మణ్యం, వెం కట్, నాగరాజు, వెంకటేష్, సాయికిరణ్, మహేష తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్యకల్యాణోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో ఉత్సవమూర్తులు గోవింద రాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేది కపై కొలువుదీర్చి ఉదయం 9:30 గంటల నుంచి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహిం చారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం , కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు వంటి ఘట్టాలతో కల్యాణ వేడుక కొనసా గింది. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజే శారు.

అంతకుముందు శ్రీ వరాహ లక్ష్మీనృసిం హస్వామికి గరుడ సేవను ఘనంగా నిర్వ హించారు. ఆలయ కల్యాణ మండపంలో జరిగిన ఈ సేవలో స్వామివారి ఉత్సవ మూర్తి గోవిందరాజ స్వామిని గరుడ వాహ నంపై అధిష్ఠింప చేశారు. అష్టోత్తర శత నామావళి పూజ అనం తరం భక్తులు గరుడ వాహనం చుట్టూ ప్రద క్షిణలు చేశారు. విశేష హారతులు సమర్పిం చారు.